PUBLIC

LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

## ఎల్వీపిఇఐ@హోమ్ – ఇంటివద్ద నేత్ర సంరక్షణా సేవ ప్రారంభించడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ మరియు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ భాగస్వామ్యం

- **వృద్ధులు మరియు చలన సమస్యలున్నవారిపై దృష్టి కేంద్రీకరణ**

**హైదరాబాద్, 17 అక్టోబర్ 2024:** రోగుల ఇంటివద్ద సమగ్ర నేత్ర సంరక్షణను ప్రత్యక్షంగా అందించే ఉద్దేశ్యంతో “ఎల్వీపిఇఐ@హోమ్” అనే ఇంటివద్ద నేత్ర సంరక్షణా సేవను ప్రారంభించడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) మరియు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ భాగస్వాములయ్యారు. ముఖ్యంగా వృద్ధులు మరియు చలన సంబంధిత సమస్యలున్నవారికి నాణ్యమైన కంటి ఆరోగ్య సంరక్షణ అందుబాటును వృద్ధి చేయడానికి “సీయింగ్ ఈజ్ బిలీవింగ్” కార్యక్రమంపట్ల బ్యాంక్ నిబద్ధతలో ఈ కార్యక్రమం ఒక కీలక భాగం.

ఐక్యరాజ్యసమితి జనాభా నిధి *ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023* నివేదిక భారతదేశంలో పెరుగుతున్న వృద్ధుల జనాభాను హైలైట్ చేసింది. 60 ఏళ్లు మరియు అంతకంటే పైబడిన 149 మిలియన్ల వృద్ధుల జనాభా 2050నాటికి దాదాపు రెట్టింపయి 347 మిలియన్ల సంఖ్యకు చేరుతుందని అంచనా. ఈ జనాభా మార్పు దృష్ట్యా, వృద్ధుల సంరక్షణలో పెరుగుతున్న డిమాండ్ తీర్చడానికి మరియు సాంప్రదాయక ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై ఒత్తిడిని తగ్గించడానికి హైదరాబాదులోని కల్లం అంజిరెడ్డి ప్రాంగణంనుంచి నడపబడే ఎల్వీపిఇఐ@హోమ్ వంటి వినూత్న ఆరోగ్య సంరక్షణా నమూనాలు కీలకమైనవి.

ఎల్వీపిఇఐ@హోమ్ సేవలు సంస్థకు ఒక ఫోన్ కాల్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చు. దాని తరువాత శిక్షణపొందిన ఒక విజన్ టెక్నీషియన్ లేదా ఆప్టోమెట్రిస్ట్ రోగి ఇంటిని సందర్శించి, ఒక సమగ్ర కంటి పరీక్ష చేస్తారు. ఇందులో ఈ క్రిందివి ఉంటాయి:

- కంటి చరిత్ర వివరాలు సేకరించడం, టార్చ్ లైట్ పరీక్ష మరియు రిఫ్రాక్షన్ పరీక్ష
- యాంటీరియర్ సెగ్మెంట్ పరీక్ష, మరియు కంటి ఒత్తిడి పరీక్ష; కంటిలోపల చూడటానికి ఫండస్ మూల్యాంకనం
- అల్ట్రాసౌండ్ బి-స్కాన్, ఒఎం మరియు ప్యూపిల్-ఎక్స్ (అవసరాన్ని బట్టి)
- ఎల్వీపిఇఐలోని డాక్టరుతో టెలీ-కన్సల్టేషన్
- వ్యాఖ్యలు, రోగ నిర్ధారణ, నిర్వహణ ప్రణాళిక, ప్రిస్క్రిప్షన్ (ఉంటే), తరువాతి సందర్శన వివరాలతో ఒక వివరమైన ఈ-వైద్య నివేదికను నమోదైన రోగి ఫోన్ నంబరుకు పంపుతారు. నేత్ర సంరక్షణ కొనసాగింపును నిర్ధారించడానికి దీనిని ఐస్మార్ట్ (ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్) కు అనుసంధానించబడుతుంది కూడా. ఒకవేళ

LV Prasad Eye Institute

standard chartered

కంటి స్థితివలన తదుపరి పరీక్ష లేదా శస్త్రచికిత్స అవసరమైతే, సమీపంలోని ఎల్విపిఇఐ కేంద్రానికి వెంటనే పంపుతారు.

- మధుమేహ సంబంధిత రెటినోపతి మరియు గ్లకోమాకొరకు ఎఐ-ఆధారిత పరీక్ష
- సూచించిన కళ్ళద్దాలను ఇంటివద్దకు తెప్పించుకోవాలనుకునేవారికి, ఎల్విపిఇఐ ఆప్టికల్ సేవలద్వారా పంపబడతాయి. అర్హులైన నిరుపేద వృద్ధులకు ఉచితంగా కళ్లద్దాలను అందింస్తారు.
- అర్హులైన రోగులకు ఉచితంగా శుక్ల శస్త్రచికిత్సలు

.

నివారించగల అంధత్వాన్ని పరిష్కరించడంపై దృష్టి కేంద్రీకరిస్తున్న "సీయింగ్ ఈజ్ బిలీవింగ్" కార్యక్రమంద్వారా, స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ తన లక్ష్యాన్ని విస్తరించడానికి మరియు వెనుకబడిన సమాజాలకు మరియు గ్రామీణ మరియు పట్టణ వృద్ధులకు అవసరమైన నేత్ర సంరక్షణా సేవలను అందించడంలో ఎల్విపిఇఐ మిషనుకు మద్దతునిస్తుంది.

**స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ సస్టైనబిలిటీ అధిపతి కరుణా భాటియా** మాట్లాడుతూ "నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉంచడం ప్రాముఖ్యతను మేము గుర్తించి, నేత్ర సంరక్షణా రంగంలో సామర్థ్యాన్ని వ్యూహాత్మకంగా నిర్మిస్తున్నాము. ఎల్విపిఇఐతో మా భాగస్వామ్యం ముఖ్యంగా వృద్ధులకు నేత్ర సంరక్షణా సేవలలో అంతరాన్ని తగ్గించడానికి ఒక అర్థవంతమైన అడుగు. ఈ మద్దతులో భాగంగా, సమాజాలను శక్తివంతం చేసి, సమగ్ర శ్రేయస్సును మెరుగుపరిచే స్థిరమైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలకు మద్దతునివ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము," అన్నారు.

స్టాండర్డ్ ఛార్టర్డ్ 'సీయింగ్ ఈజ్ బిలీవింగ్' కార్యక్రమం ఈ ప్రపంచ దృష్టి దినోత్సవం రోజు తన 21వ వార్షికోత్సవం జరుపుకున్నది. 2003 సంవత్సరంలో భారతదేశంలో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం 15 మిలియన్లకు పైగా భారతీయులను చేరుకున్నది, వ్యూహాత్మక భాగస్వామ్యాలు మరియు చొరవలద్వారా రాబోయే 3 సంవత్సరాలలో 18 మిలియన్లకు పైగా ప్రజలవద్దకు తీసుకుని వెళ్లాలనే నిబద్ధతతో ఉన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ "నేత్ర సంరక్షణను ప్రజల ఇంటివద్దకు తీసుకువెళ్లాడానికి ఎల్విపిఇఐ వ్యూహాత్మక చొరవతో ఎల్విపిఇఐ@హోమ్ సమాంతరంగా ఉన్నది. ఇది జనాభా అవసరాలకు అనుగుణంగా నేత్ర సంరక్షణా పంపిణీలో ఒక పరిణామం మరియు ఆవిష్కరణ," అన్నారు.

నెట్వర్క్ డైరెక్టర్-ఆపరేషన్స్ డా సూర్యస్నత రథ్ ఈ సందర్భంగా తన భావాలను పంచుకుంటూ, "ఎల్విపిఇఐ@హోమ్ సరిగ్గా రోగి ముంగిట సమర్థవంతమైన ఆప్థాల్మిక్ నేత్ర సంరక్షణను ఉంచుతుంది. కోవిడ్ మహమ్మారి సమయంలో ఎల్విపిఇఐ కేంద్రాలను చేరుకోలేని రోగులకు, ముఖ్యంగా దృష్టి హాని కలిగించే వ్యాధులున్న వృద్ధ రోగులకు, సంరక్షణ కొనసాగింపును నిర్ధారించడానికి ప్రయోగాత్మకంగా మొదటిసారి ఇది చేయబడింది," అన్నారు.

PUBLIC

LV Prasad Eye Institute

standard chartered


**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

**రాహుల్ విర్కర్**

హెడ్ – ఎక్స్టర్నల్ కమ్యూనికేషన్స్

స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్, ఇండియా

ఈమెయిల్: rahul.virkar@sc.com

**అనీతా కానుకొలను**

అసోసియేట్ డైరెక్టర్ – కమ్యూనికేషన్స్

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్

ఈమెయిల్: aneetha.kanukolanu@lvpei.org


**స్టాండర్డ్ ఛార్టర్డ్:** భారతదేశంలో స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ 165 సంవత్సరాలకు పైగా నిరంతరంగా పనిచేస్తున్నది. ఇది దేశంలో ప్రాచీన విదేశీ బ్యాంకులలో ఒకటిగా ఉన్నది. బ్యాంకుకు 43 నగరాలలో 100 శాఖల వ్యవస్థ ఉన్నది. ప్రధాన వ్యాపార విభాగాలలో కార్పొరేట్ మరియు ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ మరియు వెల్త్ మరియు రిటైల్ బ్యాంకింగ్ ఉన్నాయి. మారిన మరింత సమాచారానికి https://www.sc.com/in/ చూడండి.

ప్రపంచవ్యాప్తంగా, మేము ఒక ప్రధాన అంతర్జాతీయ బ్యాంకింగ్ గ్రూపు. ప్రపంచంలోని అత్యంత గతిశీల మార్కెట్లలోని 53లో మేము ఉన్నాము మరియు మరో 64 లో క్లయింట్లకు సేవలనందిస్తున్నాము. మా ప్రత్యేక వైవిధ్యంద్వారా వాణిజ్యం మరియు సమృద్ధిని నడపడమే మా ఉద్దేశ్యం. మా వారసత్వం మరియు విలువలు మా బ్రాండ్ వాగ్దానం "ఇక్కడే ఉంటాము" లో వ్యక్తీకరించబడింది.

స్టాండర్డ్ ఛార్టర్డ్ పిఎల్సి లండన్ మరియు హాంకాంగ్ స్టాక్ ఎక్స్చేంజ్ లలో లిస్ట్ చేయబడింది.

మరిన్ని కథనాలు మరియు నిపుణుల అభిప్రాయాలకు దయచేసి sc.com.లో Insights చూడండి. స్టాండర్డ్ ఛార్టర్డ్ ను X, LinkedIn, Instagram మరియు Facebook.లో ఫాలో అవండి.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ):** 1987 సంవత్సరంలో "అవసరమున్న వారందరికీ అందుబాటులో ఉండే అత్యుత్తమ మరియు సమానమైన నేత్ర సంరక్షణా వ్యవస్థలను రూపొందించాలి" అనె లక్ష్యంతో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం.

ఈ లక్ష్యం అనుసరణలో ఎల్విపిఇఐ డాక్టర్లు మరియు శాస్త్రవేత్తలు నేత్ర పరిశోధనలో అత్యాధునికీకరణ దిశలో కృషి చేస్తున్నారు. తన ఐదు-శ్రేణి "నేత్ర ఆరోగ్య పిరమిడ్" నమూనాద్వారా, సంస్థ ఇప్పటివరకూ 3 కోట్ల 89 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం. మరింత సమాచారానికి సంస్థ వెబ్సైట్ www.lvpei.org ని సందర్శించండి.